COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : సెప్టెంబర్ 19, 2016.

# టూరిజం ప్రాజెక్టులను ప్రైవేటీకరించే ఆలోచన విరమించుకోవాలి.

రాష్ట్రంలోని ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న వాటిలో 39 ప్రాజెక్టులను ప్రైవేటు సంస్థలకు అప్పగించాలన్న ప్రయత్నం విరమించుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగాన్ని క్రమంగా ప్రైవేటుపరం చేయానికి ప్రయత్నం చేస్తున్నది. ప్రముఖ పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రాల్లో టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ 300 రిసార్ట్‌లు, లాడ్జి, బోట్ షికారు లాంటి ప్రాజెక్టులు నిర్వహిస్తుంది. దానిలో మొదట విడతగా, 39 ప్రాజెక్టులను ప్రైవేటీకరించి మిగిలిన వాటిని కూడా క్రమంగా ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నది.

ప్రాజెక్టులను ప్రైవేటీకరించడంవల్ల పర్యాటకులను ఇప్పటివరకు అందే సౌకర్యాలు ప్రియం అవుతాయి. ప్రైవేటు సంస్థల లాభాలకోసం వాటిని రెస్టారెంట్లుగా మారిస్తే పర్యాటకుల రక్షణ ప్రశ్నార్థకమవుతుంది. ఎపిటిడిసిలో పనిచేసే ఉద్యోగులను తొలగించి వారి అనుయాయులను పెట్టుకుంటారు. దీనివల్ల టూరిజం శాఖలో పనిజేస్తున్న ఉద్యోగులు రోడ్డున పడతారు.

ప్రభుత్వం ఆర్థిక వనరులు వెచ్చించి ఎంతో అభివృద్ధి చేసిన పర్యాటక రంగాన్ని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం ఏమాత్రం సబబుకాదు. అందువల్ల ప్రభుత్వం తక్షణం ఈ ప్రయత్నాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వమే పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి సౌకర్యాలు మెరుగు పరచాలని కోరుతున్నాం.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి